నల్లగొండ సత్యనిష్ఠ
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి
30 గురువారం జులై 2026 పేజీలు: 3

# అమెరికాలో తెలుగు ప్రజలతో సమావేశమైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ-జిల్లా 29 (సత్య నిష్ఠ)**
అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అక్కడ స్థిరపడిన తెలుగు ప్రజలతో బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు శ్రీను యాదవ్ నాగనబోయిన, కరుణాకర్ వంగూరు, శేఖర్ నల్లబోతుల, రవీందర్ గడ్డంపల్లి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని , గుత్తా అమిత్ రెడ్డి గార్లను సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ప్రవాసుల సహకారం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " ఎక్కడ స్థిరపడిన, ఎంత స్థాయికి ఎదిగిన మన మాతృభూమిని మరచిపోవద్దని తెలిపారు. మన రాష్ట్ర అభివృద్ధికి ప్రవాస తెలుగువారందరు ముందుకు రావాలని , తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు , అసోసియేషన్ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోదాడ జడ్పీహెచ్ఎస్, డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ పవర్





**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**
విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. కోదాడ పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి బెంచీపై కూర్చుని పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల తనిఖీ అనంతరం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ తాసిల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జెవిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# "వినూత్న శైలిలో గురుపూర్ణిమ"



**కోదాడ - జులై 29, (సత్యనిష్ఠ)**, పట్టణ పరిధిలోని, కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో గురు పూర్ణిమ సందర్భంగా విద్యార్థులకు "కెరీర్ గైడెన్స్" (వ్యక్తిత్వ వికాసం, వృత్తి విద్య లక్ష్యాలు), పై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమా నికి సభాధ్యక్షత స్థానాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రమణా రెడ్డి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ కళాశాలలో బోధనలో చేపడుతున్న వినూత్న పద్ధతులను వివరించారు. ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ విద్య మాజీ కమిషనర్ డి. చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ వార్తా పత్రికల ద్వారా, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా, కాంపిటేటివ్ బుక్స్‌ని అధ్యయనం చేయడం ద్వారా జ్ఞానం తో పాటు, జీవితంలో స్థిరపడ వచ్చునని ఆయన అన్నారు. అలాగే మార్కెట్లో ఏ ఉద్యోగానికి ఎక్కువ డిమాండ్ ఉందో కూడా తెలుసుకోవచ్చు అన్నారు. అందుకోసం ఎలాంటి విద్య చదవాలి? నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలి అనే విషయాలు తెలుస్తాయన్నారు.ఐవక్తగా పాల్గొన్న మద్రాస్ ఐఐటి కళాశాల ప్రొఫెసర్ (ఆచార్యులు) శ్రీనివాస చక్రవర్తి పాల్గొని మాట్లాడుతూ నేర్చుకోవాలి అనే సంకల్పం బలంగా ఉంటే గ్రామీణ నేపథ్యం, బీదరికం ఆటంకం కాదని, సోదాహరణంగా, సాధికారికంగా, సరళ శైలిలో వివిధ శాస్త్రవేత్తల అనుభవాలను, సినిమాల లోని విషయాలను, మంచి పుస్తకాలను ఉటంకిస్తూ అర్థవంతంగా వివరించారు. విద్యార్థులు నూతన ఆవిష్కర ణలకొరకు నిరంతరం ప్రయత్నిస్తూ విజయాన్ని సాధించాలని అన్నారు. కొత్త నైపుణ్యాల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉండాలని అలా చేస్తే విజయం మీ సొంతమవుతుందన్నారు.ఎప్పుడూ నేర్చుకోవాలి అనే తపన, కోరికతో కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవాలి అన్నారు. విశ్రాంత ప్రధాన ఆచార్యులు, ఆంగ్లోపన్యాసకులు పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న స్థితి నుంచి అత్యున్నత స్థాయికి ఎదగడానికి మార్పును అస్త్రంగా మలచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో, అన్నదానం



**కోదాడ - జులై 29, (సత్య నిష్ఠ)**, ఇటీవల అకాల మరణం చెందిన వరగాని రూపేష్ జ్ఞాపకార్థం ఆయన తండ్రి వరగాని రామ కృష్ణ ఆర్థిక సహకారంతో కోదాడలోని రంగా థియేటర్ వద్ద బుధ వారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రోగులు, ఆటో డ్రైవర్లు, దినసరి రిక్షా కార్మికులు, పేదలకు 200 మందికి భోజనాలు పంపిణీ చేశారు. పుట్టెడు బాధలోనూ పేదల ఆకలి తీర్చాలనే ఆలోచన చేయడం గొప్ప విషయమని స్వర్ణభారతి ట్రస్ట్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ జెనరల్ శ్రీమతి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ట్రస్ట్ కో ఆర్డినేటర్లు వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర రావు, ట్రస్ట్ పి ఆర్ ఓ చీదేళ్ల హనుమంతరావు, బండారు శ్రీనివాసరావు, కందిబండ నాగేశ్వరరావు, ఐ డొనేషన్ కో ఆర్డినేటర్ పైడిమర్రి సుధాకర్, స్వర్ణభారతి స్వయం సేవక్ మేళ్లచెర్వు రామకృష్ణ, చీదేళ్ల సురేష్, శిరంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బండారు యాదయ్యను పరామర్శించిన నరేందర్ గౌడ్



మునుగోడు- జులై 29 (సత్య నిష్ఠ)

జెపి మాజీ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య (బొబ్బిలి) కంటి ఆపరేషన్లు చేసికొని ఇంటి దగ్గర రెస్ట్ తీసుకుంటున్న సందర్భంగా వారిని బుధవారం పరామర్శ చేసిన బిజెపి కార్మిక విభాగం లేబర్ సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్ నాతో పాటు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య.మండల ప్రభారి వెంకటనారాయణ రెడ్డి.మాజీ సర్పంచ్ పగిళ్ళ బిక్షం.జిల్లా కార్యవర్గ సభ్యులు కంభంపాటి నర్సింహ్మ. మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్. వడ్డేపల్లి శంకర్.కర్నాటి యాదయ్య.కట్కూరి నరేందర్.పిట్టల రాములు.మాదగోని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, మెటీరియల్ పంపిణీ




నల్లగొండ-జులై 29 (సత్యనిష్ఠ)

నల్గొండ నగరము హిమగిరి కాలనీలో ఉన్న శిక్షణా కేంద్రం నందు, యూత్ ఫర్ సేవా మరియు సర్వీస్‌నౌ (సర్వీసెనౌ) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గడిచిన ఆరు నెలలుగా మహిళలకు నిర్వహించిన ఉపాధి శిక్షణా కార్యక్రమంలో భాగంగా, ఐదో బ్యాచ్‌కు చెందిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు సర్వీస్‌నౌ సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు, కుట్టు మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చాప్టర్ అడ్వైజరీ మెంబర్లు సుధారాణి గారు, భరద్వాజ్ గారు, యూత్ ఫర్ సేవా సి.ఎస్.ఆర్ (జూ=) మేనేజర్ ప్రవీణ్ సింగ్ గారు, లైవ్లీహుడ్ మేనేజర్ విశ్వతేజ గారు, జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్ గారు, ఉపాధి శిక్షకురాలు (తీఘఱఅవతీ) నాగమణి గారు పాల్గొని లబ్ధిదారులకు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతోనే ఈ ఆరు నెలల ప్రత్యేక శిక్షణను అందించడం జరిగిందని తెలిపారు. నేర్చుకున్న ఈ నైపుణ్యం ద్వారా సొంతంగా ఉపాధి పొందుతూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని లబ్ధిదారులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, యూత్ ఫర్ సేవా వాలంటీర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో ఎక్కువ లాభం

- **రైతుల తోటల్లో సొరకాయ, బీర, కీర దోస సాగు పరిశీలించిన**
- **జిల్లా కలెక్టర్ తేజస్ పవర్**

**నడిగూడెం (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**

వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, కాబట్టి రైతులు సాంప్రదాయ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. నడిగూడెంలో నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఆయన గ్రామానికి చెందిన రైతులు దున్న రవి, రమణ తమ పొలాల్లో సాగు చేసిన సొరకాయ, బీరకాయ, కీర దోసకాయ



తోటలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధిస్తున్న రైతు నైపుణ్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

**వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువ**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఒక ఎకరం వరి సాగుకు ఏకంగా 45 నుంచి 55 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని, అదే పత్తికి 25 లక్షల లీటర్లు, ఇతర ఆరుతడి పంటలకు ఇంకా తక్కువ నీరు సరిపోతుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువల ద్వారా సాగునీరు రావడం కష్టమని, ఉన్న అరకొర నీటితో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే శ్రేయస్కరమని స్పష్టం చేశారు.

**కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం**

రైతులకు నిలకడైన ఆదాయం అందించే దుకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏడిఏ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏవో మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

- **అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీ నరసింహా**

**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్పీ మాట్లాడుతూ "సైబర్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి, బాధితులకు త్వరగా నగదు రిఫండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సైబర్ వారియర్ సిబ్బంది, పోలీసు అధికారుల సమన్వయ సమావేశంలో ఎస్పీ"జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో సైబర్ మోసాల కేసుల దర్యాప్తు వేగవంతం చేయడం, బాధితులకు త్వరగా నగదు రిఫండ్ చేయడం, మరియు ప్రజలను చైతన్యపరచడం వంటి ప్రధాన అంశాలపై జిల్లాలోని పోలీసు అధికారులు, సైబర్ వారియర్ సిబ్బందితో ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన, అప్రమత్తత పెరిగినప్పుడే మోసాల నుండి రక్షణ పొందుతారని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పేర్కొన్నారు. సైబర్ మోసాలపై వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. బాధితులు మోసపోయిన డబ్బును సాధ్యమైనంత త్వరగా త్వరగా వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు. దీనికోసం బ్యాంకులు, కోర్టు అధికారులతో తగిన సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు ప్రస్తుతం పెద్ద సమస్యగా మారాయని, సిబ్బంది ప్రతి కేసును ఎంతో బాధ్యతగా తీసుకుని పనిచేయాలని అన్నారు. సైబర్ మోసగాళ్ళు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, ఓటీపీలు మరియు సీక్రెట్ పిన్ (పిన్ )




నంబర్లను దొంగిలించి ప్రజలను ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారు. ఫోన్ కాల్స్ లేదా సందేశాల (మెసేజెస్ ) ద్వారా అపరిచిత వ్యక్తులు డబ్బులు పంపాలని అడిగితే అది సైబర్ మోసగాళ్ళ ఎత్తుగడ అని గ్రహించాలి. అత్యాశకు పోతే తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలి అన్నారు. సైబర్ నేరగాళ్లు భయాన్ని మరియు అత్యాశను పెట్టుబడిగా పెట్టుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి. మోసం జరిగినట్లు గుర్తించాగానే గోల్డెన్ హవర్ మొదటి గంటలో ఫిర్యాదు చేయాలి అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి.మీ బ్యాంక్ ఓటీపీ ఎటిఎం పిన్ లేదా యూపీఐ పిన్ ఎవరికీ చెప్పకండి. యూపీఐ ద్వారా డబ్బులు అందుకోవడానికి పిన్ నంబర్ అవసరం లేదు అని గ్రహించండి. అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజ్ లు నమ్మి అన్యాడెస్క్ , టీంవ్యూర్ వంటి రిమోట్ యాప్స్ ఇన్‌స్టాల్ చేయొద్దు.'బ్యాంక్ ఖాతా బ్లాక్ అవుతుంది' అంటూ వచ్చే బెదిరింపు ఎస్ఎంఎస్‌లను నమ్మకండి.లాటరీలు, ఉచిత రీఛార్జ్‌లు, తక్కువ ధరల ఆఫర్ల లింకులను క్లిక్ చేయకండి.సోషల్ మీడియా, ఈమెయిల్ ఖాతాలకు కష్టమైన పాస్‌వర్డ్‌లు వాడండి.అన్ని డిజిటల్ ఖాతాలకు, సోషల్ మీడియా ఖాతాలకు 2-స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసుకోండి.రైల్వే స్టేషన్లు, కేఫ్‌లలోని ఉచిత వై-ఫైలలో బ్యాంకింగ్ లావాదేవీలు చేయకండి. యూట్యూబ్ లైక్‌లు, రేటింగ్‌లు ఇస్తే డబ్బులిస్తామనే మోసపూరిత పార్ట్ టైమ్ ఉద్యోగాలను నమ్మకండి. అధికారిక వెబ్‌సైట్ చిరునామా చివర 'https://' మరియు లాక్ గుర్తును పరిశీలించండి. సామాజిక మాధ్యమాలలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను నమ్మకండి.డిజిటల్ అరెస్ట్ (డిజిటల్ అరెస్ట్ ) మోసాలకు భయపడకండి, చట్టబద్ధమైన ఏ పోలీసు లేదా దర్యాప్తు సంస్థ (సిబిఐ , ఇడీ , కస్టమ్స్ ) కూడా మిమ్మల్ని స్కైప్, వాట్సాప్ వీడియో కాల్స్‌లో గంటల తరబడి బంధించి 'డిజిటల్ అరెస్ట్' చేయవు. డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ పార్శిల్స్ మీ పేరిట వచ్చాయని బెదిరిస్తే, వెంటనే ఫోన్ కట్ చేసి స్థానిక పోలీసులను సంప్రదించండి. కేసుల నుండి తప్పిస్తామంటూ అపరిచితులు చెప్పే 'సీక్రెట్' లేదా 'ప్రభుత్వ' బ్యాంక్ ఖాతాలకు డబ్బులు అస్సలు పంపవద్దు. అధికారుల, విఐపిల పేరుతో ఆన్లైన్ లో వచ్చే ప్రకటనలు, రిక్వెస్ట్ లు నమ్మి తెలియని వస్తువులకు డబ్బు చెల్లించవద్దు. తక్కువ ధర ఆఫర్లు, సెకండ్ హ్యాండ్ వాహనాలు ఓఎల్ఎక్స్ / ఫేస్‌బుక్ మార్కెట్ ఉన్నాయి, ఆర్మీ ఆఫీసర్ల పేరిట నకిలీ ఐడీ కార్డులు చూపిస్తూ, చాలా తక్కువ ధరకే కారు లేదా బైక్ అమ్ముతామనే ప్రకటనలను నమ్మకండి. వస్తువును నేరుగా చూడకుండా గేట్ పాస్, కొరియర్ ఛార్జీలు, లేదా రిజిస్ట్రేషన్ ఫీజుల పేరిట అడ్వాన్స్ చెల్లించవద్దు.

## పెట్రోల్ బంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- **భారత్ పెట్ లో పెట్రోలియం ఏపీ, తెలంగాణ స్టేట్ హెడ్ చతుర్వేది టోనేష్. కె**




**నలగొండ- జులై 29( సత్య నిష్ట)** భారత్ పెట్రోలియం బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ, తెలంగాణ స్టేట్ హెడ్ చతుర్వేది టోనేష్.కే అన్నారు బుధవారం నార్కె ట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం సమీ పంలో భారత్ పెట్రోల్ పెట్రోలియం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అరుణాచల ఫ్యూయల్ స్టేషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ హైవేపై పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం హర్షణీయమని అని అన్నారు. పెట్రోల్ బంక్ లో నైట్రోజన్ గాలి సదుపాయం ఉందని అన్నారు. ఆయిల్ చేంజ్ మిషన్ బైక్ ల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెట్రోల్ బంక్ లో నాణ్యమైన సేవలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం వరంగల్ టి ఎం సుధీర్ , వరంగల్ టిసి మనీష్ మిట్టల్ నల్గొండ ఎస్ఓచంద్రకాంత్ నాయక్, ఆదిత్య యాదవ్, పెట్రోల్ బంకు యజమానులు అలుగువెల్లి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సామ రవికిరణ్ రెడ్డి, బొద్దు నాగిరెడ్డి ,పులిమామిడి శ్రీకాంత్ రెడ్డి, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, నల్గొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## శివన్నగూడెం ముంపు బాధితులకు పరిహారం ఇప్పించేందుకు కృషి

- **287 గృహాలు ముంపునకు గురైనవి**
- **54 మంది సొంతంగా ఇండ్లు నిర్మించుకున్నారు**
- **జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**మర్రిగూడ-జిల్లా 29 (సత్య నిష్ట)** శివన్న గూడెం రిజర్వాయర్‌లో ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన మర్రిగూడ మండలం, శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురై శివన్న గూడెం రిజర్వాయర్ సమీపంలోని ముంపు బాధితులు స్వంతంగా నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు. రిజర్వాయర్ ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం చింతపల్లి వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే 54 మంది ముంపు బాధితులు మాత్రం శివన్న గూడెం వద్ద ఒక ప్రైవేట్ వెంచర్ లో వారి సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకొన్నారు. రిజర్వాయర్ ముంపుకు 287 కుటుంబాలు గురికాగా, అందులో 54 మంది స్వంత గృహాలు నిర్మించుకొన్నారని, అధికారులు కలెక్టర్ కు తెలిపారు. చింతపల్లి వద్ద ఇంకా 32 మందికి ప్రభుత్వ ప్లాట్స్ రావాల్సి ఉందని ,అయితే చింత పల్లి వద్ద కేటాయించిన ప్లాట్స్ కి నంబర్ల కేటాయింపు, స్థలాలను భౌతికంగా అప్పగించడంలో ఆలస్యం వల్ల ప్రైవేట్ వెంచర్‌లో గృహాలునిర్మించుకున్నామని ,అందువల్ల తమకు ఇందిరమ్మ గృహాలకు ఇచ్చే మొత్తం 5 లక్షల రూపాయలను ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ సమస్యలను తీర్చాలని,ప్లాట్స్ కు సంబంధించి కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమి వివాదం తీర్చాలని, నిర్మించుకొన్న గృహా సముదాయంలో రోడ్లు, టాయిలెట్లతోపాటు, గ్రామానికి బస్సు సౌకర్యం,పబ్లిక్ టాయిలెట్, దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.. ముంపు బాధితుల సమస్యలన్నీ విన్న తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శివన్నగూడెం రిజర్వా యర్ కింద భూములు కోల్పోయిన రైతులు ఇప్పటివరకు ఎంతవరకు చెల్లింపులు చేయడం జరిగిందో అలాగే ఇంకా ఎంత చెల్లించాల్సి ఉన్న వివరాలన్నీ తెలుసుకోవడం జరుగుతుందని, అలాగే ఇటీవలే వచ్చిన కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివాదానికి సంబంధించిన భూమి విషయాన్ని 10, 15 రోజుల్లో అవార్డు పూర్తి చేసి తక్కిన వారికి ప్లాట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ,అలాగే గ్రామస్తుల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ శ్రీదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి, మండల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## మనో మార్గదర్శక బెస్ట్ సైకాలజిస్ట్ రాష్ట్ర అవార్డును అందుకున్న నిఖతున్నిసా




**నల్లగొండ: జూలై 29(సత్య నిష్ట)** జాతీయ మనస్తత్వ శాస్త్రవేత్తల దినోత్సవం సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అడ్వాన్స్‌డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన నిఖతున్నిసాకు మనో మార్గదర్శక బెస్ట్ సైకాలజిస్ట్ రాష్ట్ర అవార్డును ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును పొందిన ఈ ప్రాంతపు విశిష్ట మనస్తత్వ శాస్త్రవేత్తలలో నిఖతున్నిసా ఒకరు కావడంతో ఈ గౌరవం నల్గొండ జిల్లా మానసిక ఆరోగ్య సంక్షేమ రంగానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఆధ్యాత్మిక ఆధారిత కౌన్సెలింగ్ సైకాలజీ ద్వారా ఆమె చేసిన విశేష కృషికి, దెబ్బతిన్న బంధాలను పునరుద్ధరించడానికి ఆమె చేసిన నిరంతర ప్రయత్నాలకు, వ్యక్తిగత కౌన్సెలింగ్ అందించినందుకు అలాగే స్పెషల్ ఎడ్యుకేటర్‌గా ఆమె చేసిన నిరంతర సేవలకు మరియు వ్యసనాల బారిన పడి ఇబ్బంది పడుతున్న వారిలో సంపూర్ణ వ్యక్తిగత మార్పును ప్రేరేపించి నందుకు గానూ ఆమెకు ఈ ప్రతిష్టా త్మక మనో మార్గదర్శక్ బెస్ట్ సైకాలజిస్ట్ రాష్ట్ర అవార్డు లభించింది. ఈ విశిష్ట అవార్డును అందుకున్నందుకు ప్రముఖ వ్యక్తులు,సైకియాట్రిస్ట్ పురుషోత్తం,సర్జన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,అల్లీ శ్రీనివాస్ గాలిపల్లి,కోల అన్నారెడ్డి,ఈద కుమారస్వామి,లయన్స్ గవర్నర్ కొంజరల మహేష్ నిఖతున్నిసాను అభినందించారు.

## గౌతమి పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో 'పోలీస్ అక్క' కార్యక్రమం

- **మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత : అడిషనల్ ఎస్పీ రమేష్**






**నల్లగొండ -జిల్లా 29 (సత్య నిష్ట)** నల్లగొండ జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, రక్షణే లక్ష్యంగా షీ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, అసభ్య ప్రవర్తన, వెంటపడటం (స్టాకింగ్), సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బ్లాక్‌మెయిల్, సైబర్ నేరాలు వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మహిళలు లేదా విద్యార్థినులు ఇటువంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం షీ టీం అధికారులు మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు, అత్యవసర సహాయ నంబర్లు, భరోసా కేంద్రాల సేవలు, సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఎస్ఐ అమీన్, రూరల్ ఎస్ఐ శివకుమార్, షీ టీం అధికారులు, పోలీసు సిబ్బంది, గౌతమ్ పాఠశాల చైర్మన్ రమేష్ రెడ్డి గారు, కరెస్పాండెంట్ శిరీష రెడ్డి, ఫిరోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.